


# నింద్యమైన ఆత్మహత్య

శ్రీ వసరాల రామకృష్ణారావు

"మీ రీమధ్య ఊళ్ళోలేరు. ఘోరాలు జరిగిపోతున్నాయ్" అని ఊళ్ళో పెద్దమనుషులు శశాంక శేఖర శాస్త్రిగారివద్ద గోలెట్టేరు.

"ఏం చెయ్యమన్నారు, లోకం నానాటికి పాపపంకిలమై పోతోంది. అందుకనే స్వంతపనిమీద కేంద్రంవెళ్ళినా, నా దృష్టికేంద్రం ఎప్పుడూ యీ వూరిమీదే ఉంటుంది. ఏం జరిగిందో వివరంగా చెప్పండి."

"మరేంలేదు. మీరు వెళ్ళిన పదిహేనురోజులకి కాశీలు నరసింహమూర్తిగారని ఒక స్పెషల్ ఆఫీసర్ ఈ వూరి మునిసిపాలిటీకి ట్రాన్స్ఫరై వచ్చాడు. అందరిలాంటివాడు కాడు."

"ఏం, జూలు-కొమ్ములు ఉన్నాయా?"

"మీ కలా హాస్యంగానే ఉంటుంది. ఒకవిధంగా సాఫీగా జరగడానికి అలవాటుపడ్డ జీవితానికి హఠాత్తుగా ఒకడొచ్చి అడ్డుపడితేఎలా వుంటుందో..."

"...ఏం చేస్తున్నాడేం?"

"ఎల్లయ్య విషయమే తీసుకోండి" అని ఆరంభించారు ఒకరు.

● ● ●

"ఇంకేంజూసుకు బతికేది, కొంప గోదార్లో కలసిపోతన్నది బాబో" అని ఎల్లయ్యహడావిడిగాపరిగెత్తుకొచ్చేడు. ఆ కంగారుచూసి వాడి పెళ్ళాం పానకాలు నోటమాట రాలేదు. తల్లి నూకాలు సరేసరి. "ఏటి జరిగిందేటి? నీ గోల సూసి నా పైపేనాలు పైనే పోతన్నయి. ఏటొచ్చిపడింది? మద్దెని నీ పెళ్ళాంగోల సూల్లేకుండావున్నాం. ఓరి డిప్పగా, బేగి సెప్పరా?"

ఎల్లయ్యకి మెయిన్ రోడ్డుమీద కిళ్ళీకొట్టువ్యాపారం. స్పెషల్ ఆఫీసరుగారు మెయిన్ రోడ్డుకి అటూ ఇటూ అక్రమంగా ఆక్రమించబడ్డ షాపులవాళ్ళందరికీ వారంరోజులలోగా షాపులు తీసెయ్యమనీ, అలా తీసెయ్యనివక్షంలో ఎన్క్రోచ్‌మెంట్ నేరంక్రింద శిక్ష వేయిస్తామనీ ఉత్తరువులు జారీ చేశాడట.

"ఆనిలువెత్తు యిగ్రహమ్మూ, కంగుమనే ఆ సొరమూ, బయ్యమేసే ఆ సూపూ, అందరు పైఅధికార్లలాగా లేడుబాబో......దమ్మపెబువులు ఆ ఎమ్మెల్యేబాబుగోరు 'నీ యాపారం నువు సూసుకో ఎల్లిగా, ఆ పైన నే వున్నాను' అని బరోసా యిచ్చేవోరు. ఇదేటి? తింటూ తింటూన్నకూడులో నీల్లోసేసినాడు ఈ ఆమెఛంద్దో!"

ఎల్లయ్య మళ్ళీ రాగాలు ప్రారంభించాడు. నూకాలు మూతి మూరెడు చేసింది. "ఓ యబ్బో! ఈడి బాబు అమ్మమ్మ మొగుడులాంటోల్లని సూసినాం. ఈమాత్తరానికే బెగిలిపోతే ఇన్నాల్లమట్టి యిన్నిరకాల యవ్వారాలు సెయ్యగల్గుదుమా? ఓసి పానకాలూ! ఇంకా సూత్తావేటే? బేగి లేసి కొప్పు సవరించుకోని, ఆ సిలకాకుపచ్చ సిలుకుసీర సింగారించుకో. ఓరి ఎర్రిబాగులకొడక! వెంటనే లేసి ఓ రిక్సా కేకేసుకురా. మొన్న సింహాసలంకాడ్నుంచి తెప్పిస్తివే, ఆ యెర్ర అరటిపల్లగెల ఆ రిక్సాలో ఎట్టించు. ఒసే, పానకాలూ! నే సెప్పింది యాదుంచుకో. అమ్మగోరి కింత పసూ్ప



(17)

కుంకుమా యిచ్చుకుని యిక బగుమానంగా యిచ్చుకో. ఔసర అయితే ఆపీచరుగోరి పాదాలు వొగ్గమాకు. తెలిచిందా? దచ్చిన యిచ్చుకుంటే ముచ్చటుపడని మారాజులున్నారా? మనమూ నూదారి." పానకాల బైలు దేరింది.

మనసు అనేదితప్ప అన్నిరకాల దినుసులూతయారుచేసి ఉత్సవాల రోజుల్లో భక్తులుప్రసాదాలరూపంలో దేవాలయానికి తీసికెళ్లడం సర్వసహజం. నరసింహమూర్తిగారిఇల్లు అలాగే అంగళ నిండిపోయింది. ఎంతకీ తలుపులు తెరవబడకపోడంతో "ఆ దైవాన్ని నమ్ముకున్నవాళ్ళందరూ" వీధిగుమ్మాన్ని కట్టడానికి సాహసం లేక అలాగే వేచివున్నారు. కొంతసేపటికి ఆ మేడమీదది కిటికీ తలుపు ఒకటి తెరుచుకుంది.

"నరసింహ నీదివ్యనామమంత్రముచేత పాపసంఘములెల్ల బ్రతుకవచ్చు!" అని జపం చేస్తున్న భక్తులందరూ నమస్కారం అన్నారు చేతులు పైకెత్తి.

"చెమ్మించాలి నేను మంత్రంతో తు ఎంకట్రాజుని" అన్నాడు తలుపు తెరచినవ్యక్తి. "నువ్వెండు ఎవరండీ, ఏవిటి మీకు నావల్ల కావలసి పని?" మూర్తి అక్కణ్ణుంచే అడిగారు. కొంచెం సేపటివరకూ ఎవరూ మాటాడలేకపోయారు. సకిలించడం నేర్చిన ఒకహిందీ మేష్టరు పొడిదగ్గుతో యిలా ప్రారంభించాడు. "చిత్తం చిత్తం ఆహాం తమరికి తెలియనిది ఏముంది? తమరు ఇలాటివి ఒప్పుకోరని నాకు తెలుసు.కాని ఏదో మాసంతుష్టిని మేము దాచుకోలేము,చిత్తగించారుకదు? ఏదో ... ఏది, చందమామకో నూలుపోగు" ఏదో కొంచెం ఆలోచించినట్లుమూర్తి నుదుట చిన్ని ముడతపడింది." సంతోషం. ఇందరు ఇన్నిరకాలు తెచ్చేరుగనుక ఒకరి దొకరితో కలసిపోయే ప్రమాదంవుంది. ఎవరు తెచ్చిన కానుకకి వారొక చిన్న చీటీకట్టి పేరు రాసి సంతకంచేసి కింద మా గుమాస్తా ఉంటాడూ ఇవ్వండి." ఇదంతాఅయేసరికి అరగంటపట్టింది. భక్తుల మొహాలు సంతోషంతో విప్పారేయి. కాంతల మిలమిలకీ కాసుల గలగలకీ కరిగిపోని కఠినచిత్తు డెవరు? అనుకున్నాయి.

"వెళ్లొస్తాం బాబుగారు. మమ్మల్ని ఒకంట చూడండి."

"అందుకే ఈప్రయత్నం" మళ్ళీ కిటికీరెక్క తెరుచుకుంది. అందరూ తలలు పైకెత్తేరు.

"మళ్ళీ మరి దర్శన మెప్పుడుబాబూ?"

"ఎలాగా కోర్టులో కలుసుకుంటాంగా?"

ఎవరికీ ఏంబోధపడక ఒకళ్ళ మొహాలు ఒకళ్ళు చూసుకున్నారు. అతని తీక్ష్ణమైన చూపుచూస్తే మాత్రం ఏదో తెలియని భయం అందరిలోనూ ఒక్కసారి ప్రసరించింది. మళ్ళీ ఖంగుమని స్వరం వినిపించింది.

"చూడండి. ఈఊరికి నేనొచ్చి ఇంకా ఎంత కాలమో కాలేదు. నేనెవరో మీరెరగరు. మీకూ నాకూ బంధుత్వంకాని స్నేహంకానిలేదు. మనసులో ఏదో ప్రత్యుపకారం ఊహించుకుని ఇలా ముడుపులూ మొక్కుబడులూ మామూళ్లూ బహుమానాల ముసుగులో తెచ్చి యివ్వడాన్ని న్యాయపరిభాషలో లంచం అంటారు. స్వయంగా సంతకాలూ వేలిముద్రలూ వేసి సమర్పించారు కాబట్టి సాక్ష్యంకూడా అనవసరం. ఇవాళే కేసుపెడుతున్నాను. పునర్దర్శనం కోర్టులోనే."

కిటికీ రెక్క 'భళ్ళ'ని మూయబడింది. భక్తులే పరీక్షకు తట్టుకోలేక పోయారు. పానకాలు లాటివాళ్ళు శోకన్నాలు ప్రారంభించారు. ఎవరి మొహాన్నీ కత్తిగాటుకు నెత్తురుచుక్కలేదు. తప్పయిపోయింది. "ఇది మా మొదటి తప్పుగా కాయండి.ఏదో తెలీకచేశాం. మమ్మల్ని క్షమించండి.ఇలాంటిమాటలు" వెలువడ్డాక మళ్ళీ కిటికీతలుపులు తెరుచుకున్నాయి.


"చూడండి. ఈ నగర పారిశుద్ధ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించడానికి నేను పంపబడ్డాను. నేను మీ హితవుకోరి వచ్చినవాణ్ణికాని మీ శత్రువునికాను. నన్నుచూసి ఎందుకు భయపడతారు? నాకు దూరంగా ఉండాలని ఎందుకు ప్రయత్నిస్తారు? మీ నగరంలోని బాటలు విశాలంగా, అందంగా ఉండడం మీ కిష్టంలేదా? కిక్కిరిసిన ఇళ్ళలో నివసించడం, రోజుకో ఏక్సిడెంటు జరగడం ఇదే మీకోరికా?" అందరూ ఒహరి మొహాలు ఒహరు చూసుకున్నారు.

"నేను వృత్తిరీత్యా ప్లీడర్ని కాకపోయినా న్యాయవాదిని. మిమ్మల్నందర్నీ కటకటాల వెనక కలుసుకోడానికి నేనిక్కడికి రాలేదు. ఎవరు తీసుకొచ్చింది వారు తీసుకెళ్ళండి. ఇంకెప్పుడూ యిలాంటి ప్రయత్నాలు చెయ్యకండి. ప్రజల సొమ్ము దుర్వినియోగం చెయ్యకండి. ధర్మమార్గం తప్పించడానికీ తప్పించుకోడానికి ప్రయత్నించకండి. అందరం కష్టపడి పనిచేద్దాం. ఈనగరాన్ని ఆరోగ్య కరంగా పునర్నిర్మిద్దాం." ఇంతింత మొహాలు చేసుకొని ఎవరి సొమ్మువాళ్ళు తీసుకుని తిరుగు మొహం పట్టేరు. వాళ్ళ మాటలు తలో రకంగానూ ఉన్నాయి.

"ఇన్నాళ్ళకి ఈఊరికి బాగుపడేయోగం పట్టినట్టుంది."

"ఏడిసింది. ఇంతకుముందు చెడిపోయిందేమిటి గనక! అయినా ఏళ్ళ, తరబడి మనం బతకడంలేదూ? మనకొచ్చిన లోటేమిటంట? ఈ నాటికి యీ పిల్లకాకిగాడొచ్చి బాగుచేస్తేగాని దిక్కులేదు కాబోలు" చల్లగా సాగుతున్న దేదో సాగనియ్యక ఎవడో వచ్చి పడుతూంటాడు ఏలినాటి శనిలాగ"

"ప్రాణాలతో తిరిగివెళ్ళే ఉద్దేశ్యం లేనట్టుంది. ఈఊరు రౌడీల రాజధాని అని తెలీదు కాబోలు."



"మొట్టమొదట అందరూ యిలా కబుర్లు చెప్పినవారే. నాలుగు మొట్టికాయలు తింటేగాని ఆ ఉడుకు రక్తం తెచ్చే ఉపద్రవం తెలిసిరాదు. తనింటికి వచ్చారుగదా అని యింతలా అవమానించి పంపుతాడా? అందుకోడానికేనా ఆర్హత వుండాలిలెండి."

"చిన్నంతరం పెద్దంతరం" అని లేనివాడు ఎప్పటికైనా పైకొస్తాడా అసి. లేకపోతే ఆ జమీందారుగారి బంగారం షాపు ఓ రెండు గజాలు రోడ్డుమీద కొచ్చిందని, నోటీసు యిచ్చినా మాట వినలేదని, కూలివాళ్లని పెట్టి చూరు కొట్టించేస్తాడా? ఇదిలా ఎన్నాళ్ళు సాగుతుందో మనమూ చూద్దాం"

కాని నరసింహమూర్తిగారి శక్తి ఏమాత్రమూ తగ్గలేదు. కనీసం సడలనైనా లేదు. ఆయన్ని ఏ విధంగా లొంగదీద్దామన్నా ఎవరికీ వశం కాకుండా పోయింది. ఎందుచేతనంటే! ఎంత చిన్న పనైనా ఆయన స్వయంగా చూసుకునేవాడు. ఊరిప్లాను తెప్పించి తనే గంటల తరబడి పరీక్షించేవాడు. ఎక్కౌంట్లన్నీ తనే పరిశీలించేవాడు. ఊరిలోని మారుమూలలన్నీ కాలినడకని వెళ్ళి చూసివచ్చేవాడు. పదే పదే నిశిత పరిశీలనకి గురిచేస్తేగాని ఏ కాగితంమీదా సంతకం పెట్టేవాడు కాదు. ఊరు బాగుపడుతున్న కొద్దీ పెద్దమనుషులకి ఊరికే చూస్తూ ఏమీ చేతకానట్టు కూచోడం కష్టమై పోయింది. ఏళ్ళతరబడి ఎవడి బాబుగారి సొమ్మనో తేరగా అనుభవించడం మరిగిన కొందరు పెద్దింటి వాళ్ళు ఎవడో కోన్‌కిస్కాయ్‌గాడు వచ్చి ఏవో నాలుగు సర్వేప్లానులు వెతికితీసి 'ఈ సందు మీదికాదు' 'ఈ పెరటిలో సహం మునిసిపాలిటీ వాళ్ళది' అని రోజుకోసంచీ దిక్కొడుతూంటే చేతకాని చచ్చు పెద్దమ్మలా కూచోడం అన్నిటికన్న అశక్యమై

పోయింది. అప్పటికేనా శశాంకశేఖర శాస్త్రిగారు తిరిగిరాడం అర్ధ ప్టంకిందే భావించారు అందరూ. తను లేని యీ కొద్దినెలల్లోనూ ఊరిలో వచ్చిన మార్పులుచూసి మనసా నొచ్చుకున్న వాళ్ళలో ఆయనొకడు.

"కాలానికి ఏం పోయేకాలం వచ్చిందీ! మాకూ మా ఊరికీ శుచీ శుభ్రమూ నేర్పడానికి పైవాడెవడో పనికట్టుకు రావాలా? ఇప్పుడు మాకొచ్చిన లోటేమిటీ? ఆ నాడు ఆ దొరలూ, దొరసాన్లూ దోషం ఆయిష్టం చెయ్యగా మిగిలినదాన్ని పూర్తిచెయ్యడానికి వచ్చాడా యీ బుద్ధిమంతుడు! ఒక ఊరిలో రోడ్లన్నీ అలా తిన్నగా సమాంతరంగా వుండాలంటే యెప్పటికైనా కుదిరే విషయమేనా అది? ఇంతకీ మా చిన్నతనంలో తారురోడ్డేమిటో ఎరుగుదుమా? ఐనా మాకేమైనా లోపం వచ్చిందా? చెట్టునీడని కూచోపెట్టి ఇసకలో చూపుడువేలితో అక్షరాలు దిద్దించేవారు, మా తాతలు మాచేత. మా 'పాండిత్యం ఏమైనా తగ్గిపోయిందా? ఈ ఊరి' స్కూలుకి సున్నం కొట్టించలేదనీ, ముందు తోటైనా లేదేమనీ అదో అల్లరా? ఇంతకీ ప్రజారాజ్యంయిది. ప్రజా అంటే సంతతి. సందర్భాన్నిబట్టి ఇక్కడ పిల్లలు అని తీసుకున్నా తప్పులేదు. అంటే ఏమీ యెరగని పిల్లల ఇష్టారాజ్యం అన్నమాట యిది. ఇంత గూఢార్థం వుందిఇందులో. అందుకేమంకు పట్టుపట్టడం, మహబాగా ఉడుక్కోడం, మాటాడితే అలగడం, మడతపేచీ పెట్టడం, మనకేది హితవో తెలియక పోడం, మనకే అన్నీ కావాలనడం, మనంతటివాడు లేడంటే పొంగిపోడం— ఈ సప్తవ్యసనాల్లూ మన మంత్రుల్నందర్నీ ఆశ్రయించివున్నాయి. ఇవి కాదని ఎవరు యెదిర్చినా అట్టేకాలం నిలబడరు. ఇది యీ కలియుగ ధర్మం. దీని ప్రకారం నడచుకోడం యువజన ధర్మం. అంతేగావి కండలో బలిమీ, రక్తంలో వేడిమీ తగ్గనికుర్రకారు చిన్నవాడొకడొచ్చి 'ఏదో విపరీతమైనమంచి' చేసేస్తానని భీష్మించుకు కూచుంటే వీడు మహా అజ్ఞానిఅయినా ఐవుండాలి. బొత్తిగా దుర్మార్గుడేనా ఐవుండాలి. దుర్మార్గుడైతేనే తప్పుకోవడం సులువు."

"ఆ దేమిటండోయ్?"

"ఆ మర్మం తెలుసుకోలేకపోయారు.




బుష్



కరెంటు రేడియో

ట్రాన్సిస్టర్

నమ్మదగిన మంచి రేడియో!

ఏ. సి. కరెంటు రేడియోలు! లేక ట్రాన్సిస్టరు రేడియో!

మీకుదగ్గరగానున్న బుష్ డీలరువద్ద వీటిని ఒకసారి చూడండి; మీకు లాభించగలదు!!

డిస్ట్రిబ్యూటర్లు:

నారాయణ్ రేడియో స్టోర్సు

బీసెంటురోడ్డు, గవర్నరుపేట, ఫోన్ 689. విజయవాడ-2.



మాకు డీలర్లులేని పట్టణములలోనూ, కొన్ని మేజరు పంచాయతీలలోనూ బుష్ రేడియోలు అమ్ముటకు పలుకుబడిగల ఉత్సాహవంతులు డీలర్లుగాకావలెను. మంచిషరతులు వివరములకు ఈరోజుననే వ్రాయండి.


కాబట్టే మీరెప్పుడూ నాకు చిన్న పిల్లలులాగే కనిస్తారు.

"ఎరుగనే ః ాలోన ఎప్పుడు న్నాడ, నేను చూడని మర్మమెద్ది గలదు ?" అని ఆ శ్రీకృష్ణమూర్తివారు గోపికా వస్త్రాపహరణ సందర్భంలో ప్రౌఢ సుందరుల ప్రశ్నించినట్టు మీ గురించీ, ఈ ఊరు గురించీ నాకు తెలియని దేముం చెప్పండి ? దేని కైనా వయసు అనుభవజ్ఞానమూ కావాలి నాయనా ! తల నెరిసినవాని ముందు తరుణవయస్కులందరికీ ఎప్పటి కైనా తల వంచక తప్పదు."

వింటున్నవారందరికీ స్థిరమైన చేయూత ఏదో దొరికినట్టు అనిపించింది.

"దుర్మార్గుడైతే తిప్పుకోడం సులువని శెలవిచ్చారే, అదెలా సాధ్యం శాస్త్రీజీ ?"

"అదిగో ఆ తొందరపాటూ ఆ అడ్డు సవాళ్ళే తగవు. ఇన్నిలా కాసేపు వాగనియ్యండి. నేను శాంతించాక మీకు కావలసినన్ని అనుమానాలు అడిగి తీర్చుకోవచ్చు. అటే మిటీ చెబుతున్నానూ, లోకం మంచీ చెడ్డా గురించి కదూ? మీరేమంటే అనండి గాని 'అందరిచేతా ఓహెహో అని పించుకునేంత మంచి' మీద నాకేం నమ్మకంలేదు. ఈ ఊర్నించి వెళ్ళి పోయిన సర్కిలిన్స్పెక్టర్నే తీసుకోండి. రాముడు వెళ్ళిపోయినపుడు అయోధ్య ఏడ్చినట్టు ఆయన వెళ్ళగానే ఈ ఊరంతా ఒ వురుమంది. అది ఈకాలంలో సాధ్యమంటారా ? ఆ సర్కిల్ గారికి బతకనేర్చడం లౌక్యం బాగా తెలుసు. లౌక్యం అంటే నే అసత్యపథం. అది ఉన్నప్పుడు ఇక మంచి అనేదాని అర్థమేమిటి ? నిజం అనేది నిప్పులాటిది. అపచారానికి వ్యభిచారానికి ఈ లవాలమైన కాలంలో దానికి అస్తిత్వమెక్కడ? ఇక ఈ కుర్ర సన్నాసి ఊసకొద్దాం. వీడేదో మానసిక కసరత్తుచేసి మానవుల మరమ్మత్తుచేదామని ఊరు ఉవ్విళ్ళూరుతున్నాడని వదంతి. ఎందుచేత వీడిలా చేస్తున్నట్టు? తాంబూలం తక్కువైందనా !"




"ఏమో, మాకుమాత్రం ఆ ఉద్దేశం ఉన్నట్టు కనబడలేదండి. నిజమో అబద్ధమోగాని మొన్న సుశీలా టాకీసు మేనేజరు ఇబ్రహీం ఐదువేలు ఆఫరు చేస్తే మస్తుగా చివాట్లుపెట్టి పంపేడని ఊరంతా గుప్పుమందండి."

"మరి? ఆనరసింహమూర్తి గురించి మరికొన్ని వివరాలు ఇవ్వండి"

"పొట్టిగా ఉంటాడండి. ఎడం చెంప మీద పుట్టుమచ్చ."

"ఏడిసినట్టుంది అతని అలవాట్లూ సరదాలూ అవీ"

"ఆమునిసిపల్ అపీసులో ఎంతసేపూ తనరూంలో కూచుంటాడు. ఏవో లెక్కల్లో పద్దుల్లో మునిగి తేలుతూ ఉంటాడు. అవసరంలేనిదే మాటాడడు ముందు ఏర్పాటు చేసుకోందే కలుసుకోనివ్వడు. మునిసిపాలిటీపాలిటి దుర్వాసముని అనుకోండి. అన్నీ టైం ప్రకారం జరగాలంటాడు."

"సరే ఒక్కొక్కరోజు బద్ధకమేసి ఆ సూర్యనారాయణమూర్తే వేళపట్టున ఉదయించడూ, యీ పిచ్చినాన్నకి టైం ఒకటా?"

"బాగా సెలవిచ్చారండి ఆఫీసుకి ఎవరేమాత్రం ఆలస్యంగా వచ్చినా సామాన్యులం చూడండి — కడుపు ఉబ్బడం మొదలుకట్టుకున్నది ఇంట్లో రాకపోవడం వరకు అనేక యాతన బాధలు ఉంటాయి. అంతమాత్రానికి ఎర్రసిరాతో మార్కు వేయించుకోవాలా?"

"సరే ఇంకెన్నాళ్ళులే ఈ ఆఫీసు ఆడంబరం ఎవరెరగన్ది! మనకి కావలసింది ఆంతరంగికం. ఇంటిగుట్టు. తెలిసిందా?"

"ఓ సిగరెట్టుకాల్చడు. ఓ కాఫీ హోటలుకి రాడు, పేకాట అడ్డు. సరిగదా తాంబూలమైనా వేసినట్టు ఎరగం."

"మరెందుకు జీవిస్తున్నట్టు?"

"ఏమో వీడి సిగతరగ. వెడితే గిడితే నూటికో కోటికో సినిమాకి వెడతాడు. అదైనాభార్యామణితోసహా. ఇంట్లోఉన్నంత సేపూ పిల్లలతో ఆడుకుంటాడట. టైమ్ఉంటేతెలుగుపద్యాలు పైకిచదువుతూంటాడని ఎవరో ఎన్న వాళ్ళు చెప్పేరు. ఆయన రాస్తాట్ట కూడా."



18)

శశాంకంగారి గుండ్రని కళ్లు మిల మిల మెరిశాయి.

"ఇంకేం దొరికి పోయాడు దొంగ." ఆనందం పట్టలేక అరచారు."

"అదేమిటి దానివల్ల అంత ఉపయోగముందా? నష్టమే ఎక్కువే!" అన్నాడు ఒక శ్రోత. శాస్త్రిగారి ఒళ్ళు భగ్గునమండింది.

"ఎవడా తెలివితక్కువమాలోక అన్నదీ? నష్టమే ఎక్కువా? ఏదీ రుజువు చెయ్యి చూదాం" శ్రోత ఒక చిన్న సంఘటన చెప్పేడు. ఇష్టం లేకపోయినా శాస్త్రిగారు కొంతసేపు శ్రోతకాక తప్ప లేదు. ఆ చెప్పిన సంఘటన ఇలా నడుస్తుంది.

"సంస్కృతం మేష్టారు తన ఒక్క కూతురికీ ఊళ్ళో వుద్యోగం వేయించి, కష్టపడి అల్లుణ్ణి వెతికితెచ్చి, ఇల్లరికం వుంచుకున్నారు. కొన్నాళ్ళపాటువుండి ఆ జామాత జై మాతా అని జండా ఎత్తేశాడు! ఎంచేతో చెప్పగల్రూ?"

"ఏముంది మేష్టారు, అల్లుడికుద్యోగం కూడా వేయించారుగా! ఏ నెల కా నెల జీతం తెచ్చి అణాపైసలతో ఒళ్ళో పోయమని వుంటాడు—ఆ ధాటికి తట్టుకోలేక తొలక జాడించాడేమో!"

"అబ్బే, అందుక్కాదు!"

"ఇల్లరికపు అల్లుడుగదా అని, ఇంట్లో మనిషేగదా అనీ అన్నిపనులూ అతనికే చెప్పి వుంటారు. దాంతో మళ్ళీ కనబడివుండడు. అంతేకదూ?"

"అదీ కాదుట!"

"మరెందుకుటా?"

"నేను చెప్తాను వినండి" అన్నాడు శాస్త్రి. అందరూ అటు తిరిగేరు.

"మొదట్నుంచీ మాష్టారి అమ్మాయి ప్రవర్తన కొంచెం మంచిదికాదని చెప్పుకుంటారు. ఈనాటికి ఇతగాడు మూడు ముళ్ళూ వేశాడని ఆ చిన్నది తన స్వధర్మం మానుకోగలదా? అదేదో వీడికంటబడివుంటుంది. దాంతో గుండె బ్రద్దలై పరుగుచ్చుకు వుంటాడు. అంత కన్న ఏముంది!"

"అలాంటిది వీడికంటబడటం నిజమేటగాని వాడు చల్లగా దాటెయ్యడానికిమాత్రం అదంత ముఖ్యకారణం కాదట."

"మరి?" ఎర్రగా చూశారు శాస్త్రిగారు. శ్రోత మొదలెట్టేడు.

"ఆ అల్లుడు పరమ దయాళువు."

"అపర జటాయువు—కదూ?"

"వినండిమరి. ఎన్నిటినైనా నవ్వుతూ భరించగల మహా సహనశీలి. అతన్ని


దీపావళి పర్వదిన సందర్భంలో మా శుభాకాంక్షలు

(కోప్-ఫాబ్రిక్స్)

ఆంధ్రప్రదేశ్ అంతటాగల మా విక్రయశాలలలో లభించును.

జాతీయ పరిశ్రమను పోషించండి చేనేత వస్త్రములనే ధరించండి.

- పక్కా రంగులు
- మన్నిక ఎక్కువ
- సరసమైన ధరలు

మీ సమీపమున గల మా విక్రయశాలలను

నేడే దర్శించండి.

రూ 1కి 5 న. పై. రిబేటు ఇవ్వబడుచున్నది.

ఆంధ్ర చేనేత సహకార సంఘము లి.,

గాంధీనగరం : : విజయవాడ-2.

బాగా నొప్పెట్టించిన విషయం వేరు."


"అదేమి ఏమి ఏమిటి?" అందరూ ఒక్కసారే ప్రశ్నించారు.

"నాకు తెలిసినంతవరకూ కళాకారులు రెండే రెండు రకాలు. అసలైన ఆర్టిస్టులు అన్నంవస్త్ర కరువై ప్రజల చేత ఏడిపించబడుతుంటారు. అమాంబాపతు ఆర్టిస్టులు ఆహారం ఎక్కువై తమ కళావైదగ్ధ్యం చేత ప్రజల్ని ఏడిపిస్తూ ఉంటారు. మన సంస్కృతం మేష్టారు రెండో కోవకి చెందుతారు. ఆయన తెలుగులో పద్యాలు రాస్తారు. అక్షరలక్షలు ఎదురిచ్చినా అవి వినడానికి ఎలాంటివారూ సాహసించరు. అందుకని ఆయనకి శ్రోత కావాలి. అందుకే ఆయన అమ్మాయికి పెళ్లి చేశారు. అందుకే అల్లుణ్ణి ఇల్లరికం ఉంచుకున్నారు. అల్లుడు ఏదైనా సహించగలిగాడుగాని పగలంతా పని చేసి సాయంకాలం విశ్రాంతికోసం ఇంటికి వచ్చేసరికి - ఈ పద్యం నడక ఎలాఉంది? (ముసలివాడు అరుస్తూ గిలగిల తన్నుకొంటున్నట్టుంది!) ఇక్కడ కవిత్వధార ఎలా వుంది! (సరిగ్గా పలు వరుస లేనివాడు పుక్కిలించి ఉమ్మినట్టుంది!)... ఇలాంటి చచ్చు ప్రశ్నలడిగి అదేపనిగా చంపేస్తే పలాయనం తప్ప అల్లుడికి మరో పథాంతరం లేకపోయింది. పద్యాలు వినలేక మనువేనా మానుకున్నాడు ఆ వెర్రి బ్రాహ్మడు!

శశాంకంగారి ముఖం మళ్ళీ ప్రజ్వలితమైంది.

"ఎవడో ఓ వెధవ కుంక చేతకాక ఏదో చేశాడని అన్నిటా అలాగే జరుగుతుందా? అయిదు నిమిషాలు దాటకుండా ఆశువుగా చెప్పిన పద్యం పంపి ఆ నరసింహం ఆటకట్టిస్తాను చూడండి."

వెంటనే చిన్న కాగితం మీద ఆయన కుదురుగా ఇలా రాశారు.




"కారుచీకట్లు చెండాడి కాంతినింప
జనులందరి హృదయాల తృప్తిజేయ
రవిని అవతారమెత్తిన శివునిమూర్తి
పేరు ఎవరయ్యా, ఇది వినువారుగాక!

అది ఆయనపైకి చదివి అందరి చేతా ఔరా అనిపించుకుని వెంటనే ఒక నమ్మకస్తుడిద్వారా నరసింహంగారికి పంపించాడు.

"చూడబ్బాయ్, ఇది నువ్వే రాసినట్టుచెప్పు. నా పేరు పైకి రానియ్యకు" అని మరీ మరీ చెప్పేడు. "మహాకవులకి ఆనకట్టు కడుతున్నారు. మనస్సులకి ఆటకట్టు చెయ్యగలరా? అది మాకే తెలుసు!" అని శాస్త్రిగారు అనుకొనేలోగా జవాబు కూడా వచ్చింది. అదీ పద్యమే ఇలా ఉంది.

"కారు హెడ్లైట్లు కాంతికి కదలకుండ
చెవుల హారెత్తు ధ్వనికైన చెదరకుండ
వంచిదారికి అడ్డుగా మధ్యనిలుచు
దనుజమహిషుడుఎవ్వరు? తమరుగాక!"

శశాంకంగారి కళావిహీనమైన ముఖంచూసి అంతా బలవంతాన నవ్వు ఆపుకున్నారు.

"ఈ పద్యం నేను రాశానని చెప్పలేదుగదా?"

"చెప్ప వలసిందేనండి. తమరో రాశారన్నారని సమయానికి జ్ఞాపకం వచ్చింది. ఎవరు రాశారని ఆయన రెండోసారి అడగేసరికి సంస్కృతం మాష్టారు పేరుచెప్పేశాను!" అందరూ నవ్వేరు.

"పోనీ బతికించావ్. నరసింహమూర్తి! ఇంతటితో అయిపోయిందనుకోకు. నీలాంటి లోకకంటకులవల్ల వెనక ఇంద్రాది దేవతలు యిలాగే బాధపడ్డారు. మాలాంటి వాళ్ళకు ఏదో అవతారం ఎత్తకా తప్పలేదు. సింహమూ కుందేలూ కథలో ఎవరు గెల్చారో ఎవరెరగనిది?"

ఓటమి అంగీకరించని శశాంకం అందరూ ఆశ్చర్యపోయి చూస్తూండగా విస విస నడిచి వెళ్ళిపోయారు!

అంతే ఆనాటి నుంచి శశాంకశేఖరశాస్త్రి మరింత తీవ్రంగా ఆలోచించడం ప్రారంభించాడు. ఎప్పుడు ఎవరు ఎవడు ఎంచక్కా ఏ రోగంతో బాధపడతాడా!" అని ఎదురు చూడ్డం వైద్యధర్మం. రోగం ఆచూకీ తెలిస్తే రోగం తగ్గకుండా రోగిచావకుండా అలా అలా ఆకట్టుకువచ్చి వైద్యులు ఆరోగ్యవంతంగా బతకొచ్చు. కాని

రోగమే అంతుపట్టకపోతే చికిత్స ఎలాచెయ్యడం? అన్ని విధాలా ఉక్కుముక్కులా ఉన్నవాణ్ణి చూసి వైద్యుడు చిరాకు పడ్డట్టు నరసింహంగారి గురించి బుర్రబద్దలుకొట్టుకొని శశాంకం మహా బాధపడిపోయాడు. ఊడుకు ఇలా బాగుపడి పోవలసిందేనా, దీనికింకేం మార్గం లేదా— దేవుడు లేడా సత్యం జయించదా? అని ఆయన మనసు పాపం అల్లల్లాడి పోయింది.

అవాళ మునిసిపల్ స్కూలు కొత్తలైబ్రరీ భవనానికి ప్రారంభోత్సవం జరిగింది. నరసింహంగారు ఊరంతా తీర్చిదిద్దడానికి వేసుకున్న ప్రణాళికలలో తొలివిజయం యిది. ఒక్క మంచిపని చెయ్యడానికి యెంత కష్టపడాలో అంతా ఆయన దీనికోసం పడ్డాడు. ఆ స్కూలు హెడ్మాష్టరు పేరు శశాంకంగారు. మరొక ధంగాపలు కుతారని ఆయన ఆ పేరుని ఇంగ్లీషులో రాసుకోడానికి జంకుతాడు. ఆయన స్కూల్లో లెక్కలు చెబుతాడని పిల్లలు చెబుతారు. కాని, స్కూల్లో స్పెషల్ ఫీజు సర్దుబాటులో యే లెక్కా తేల్చి చెప్పడనీ ఎవరినీ లెక్కచెయ్యడనీ పెద్దలు చెబుతారు. అలాంటిది ఏనాడో గ్రాంటు అయిన లైబ్రరీ భవనాల సొమ్ము తాలూకు కాగితం వెతికి తీయించి ఆ భవనం అవసరం ఊరి వాళ్ళచేత జోడించి రాయించి, పై అధికారుల ఆమోదముద్ర పొంది— దగ్గరుండి అది కట్టింపించారు. ప్రభుత్వ విద్యావిషయాన ప్రధానాధికారికి రాసి తగిన జాళం సంపాదించి పిల్లలు కూచుని చదువుకునేందుకు అవసరమైన ఫర్నిచరూ, వెయ్యి పుస్తకాలూ సేకరించాడు.

"బుల్లి బుల్లి బొమ్మల్లాంటి పిల్లలు బుల్లి బుల్లి బొమ్మలపుస్తకాలు ఆటూ ఇటూ తిరగేస్తుంటే చూడ్డానికి యెలా వుంటుందంటావ్, బుల్లీ?" నరసింహమూర్తిగారు భార్యని అడుగుతూంటే ఆమె హాయిగా నవ్వింది. అదే సమయంలో కారు ఆగింది, ఆ యింటి ముందు. శశాంకంగారు దిగేరు.

"వీరు శశాంక శేఖరశాస్త్రిగారని పండితులు, ప్రాజ్ఞులు" పరిచయం చేశాడు.

"నమస్కారం దయచేయండి."

"తరవాత మళ్ళీ ఎలాగా వస్తాను. అక్కడందరూ సిద్ధంగా వున్నారు. తమరు దయచేయడమే తరువాయి."

"దేనికి?"

శశాంకంగారు చెప్పేరు.

"బాగుంది. ఇవాళ మన గ్రంథాలయం ప్రారంభోత్సవం. మంత్రిగారు కూడా వచ్చేశారు. మీరు అధ్యక్షత వహిస్తారని అచ్చుకికూడా ఇచ్చేశాం. మిమ్మల్ని చూడాలనీ, మీ మాటలు


# NEWS TO THE PHARMACEUTICAL INDUSTRY

PLEASE CONTACT FOR YOUR REQUIREMETS OF CHEMICALS :

1. Fumaric Acid
2. Ferrous Fumarate B. P. C.
3. Ammonium Sulphate B. P.
4. Urea U. S. P.
5. Dried Aluminium Hydroxide Gel B. P.
6. Methyl Salicylate B. P.
7. Sodium Citrate B. P.
8. Potassium Citrate B. P.
9. Potassium Iodide B. P.
10. Phthalyl Sulphacetamide
11. Calcium Lactate B. P.
12. Ammonium Acetate
13. Eugenol B. P.
14. Yara Yara
15. Sodium Benzoate B. P.
16. Menthyl Salicylate

PIONEERS IN THE MENUFACTURE OF CHEMICALS IN INDIA.

SWISS CHEMICALS

A-7-142/ , Golakonda Cross Road, Musheerabad, HYDERABAD-20. (A. P.)

Phone : 32885

వినాలనీ పెద్దలతోపాటు పిల్లలుకూడా వెయ్యికళ్ళతో ఎదురుచూస్తున్నారు, కాదనకండి!"

"క్షమించండి. నిర్వీర్యమైన ఈ శంకుస్థాపనలూ, శ్రద్ధప్రాయమైన ఈ ఉత్సవాలూ వీటిలో నే పాల్గొనలేను. పరిశుభ్రంగా వున్న చిన్న బీద బాలికచేత 'తల్లీనిన్నదలంచి' చదివించి ఆ భవనం తలుపులు తెరిపించండి. ఇదివరకులా పిల్లలకి అన్యాయం చెయ్యననీ, ఆ భవనం తలుపులు ఏ కారణంచేతా మూయించననీ నాకు వాగ్దానం చెయ్యండి. ఇంత చిన్న వయసునుండీ లేత మనస్సుల్లో ఈ పటాటోపాలూ, ఆడంబరాలూ నాటడం నేను సహించలేను."

కళాంకం శశాంకం వైపు చూశాడు. ఇతడు అందుకున్నాడు.

"పోనీ మీకిష్టం లేదంటే మీటింగులో మాటాడొద్దు. వచ్చికూచోండి. అన్ని ఏర్పాట్లూ జరిగిపోయాక మీరు రాలేదంటే అందరూ ఏమనుకుంటారు? అందరిమాటా వదిలెయ్యండి. వాళ్ళకోసం యింత కష్టపడిన మిమ్మల్ని చూద్దామని ఇంటింటి పిల్లలు గంటల తరబడి కనిపెట్టుకున్నారు. ఇలాంటి రోజున వాళ్ళ మనస్సు నొప్పిస్తారా?"

అనుకున్నారుగా నరసింహమూర్తిగారు కారెక్కక తప్పలేదు. ఆనాటి కార్యక్రమలో గద్దెక్కకా తప్పలేదు! నోరువిప్పకా తప్పలేదు!

"పూజించవలసిన పుస్తకాలయం ఇది. పూర్తిగా విడని పువ్వులుమీరు. ఈ వాతావరణం ఎంతో అందంగా వుండాలిమరి! ఎక్కడా ఓ కాగితముక్క పడెయ్యకుండా, తెల్లని గోడమీద ఒక పిచ్చిగీత గియ్యకుండా బుద్ధిగా నిశ్శబ్దంగా చదువుకోవాలి. ఏం అలాగే ఉంచుతారా?"

"ఓ" అన్నాయి కొన్ని వందల సన్నాయిలు. నరసింహం గొంతుక రెడెక్కింది. ఈసారి ఆయన ఉపాధ్యాయుల బెంచీవైపు దృష్టి మళ్లించాడు.

"పరమ పవిత్రమైన పాఠశాల కోవెలు. పరమాత్మ ప్రతిబింబాలయిన పసిపాపలు మీ పిల్లలు. సాక్షిమూ ప్రలోభమూకాక పరమార్థమే మీ ప్రయోజనం కావాలి. అవునా?"

"ఏడిసినట్టేవుంది. ఎవడిక్కావాలి నీతులు! ఎక్కడ కొట్టుకొచ్చావో ఈ కొటేషన్లు? పానుకింద కూచుని పలకివేలు లాగడం అనుకున్నావు బోలు. ఇలా ఎందరున్నారో అన్ని కాలు" లోలోపల గొణుక్కున్నా పంతులయ్యలు పైకి మాత్రం 'కాదు మరీ, ఎంతమాట? నిత్యం, అయం' లాంటి ఉద్యోగ ధర్మపు నుడికట్లు వదిలారు. ఆప్రశంసలు వినగానే నరసింహం బుగ్గలు ఎరుపెక్కేయి. ఈసారి ఆయన ఊరిపెద్దల్ని సంబోధించాడు.

"మీ పిల్లలు పైచదువులకి వెళ్ళే మొదటిమెట్టు యిది. మీ వంశాంకుర జ్ఞానాంకురం ఇక్కడే. ఇన్నాళ్ళ తరబడి యిదిలావుంటే ఎలా వూరుకున్నారు? మీ బాధ్యత మీకులేదా? మీ పిల్లలబాగు మీకు అక్కర్లేదా? ఈ స్కూలూ, ఈ పేటా, ఈ ఊళ్ళో ప్రతి అంగుళమూ మీదికాదా? మీ పిల్లలు చక్కదిద్దుకోడం మీ కనీస కర్తవ్యం అవునా?"

"ఓ" అన్నాయి కొన్నివేల కాకులు. అలా అన్నా అక్కడితో ఆపుతాడేమోననీ, అలాగైనా తరువాత డ్రామా ప్రోగ్రాం వెంటనే ప్రారంభమౌతుందేమోననీ అందరూకలసి చప్పట్ల వర్షం కురిపించారు.

"అవతలివాళ్ళు వింటున్నారో లేదో అన్న కనీస సానుభూతైనా లేకుండా గంటలు గంటలు చెవుల్లో గుండెల్లో మంటలుపుట్టించే ఉపన్యాసకుల్ని వేలమంది చూశాం. ఖంగు ఖంగుమని మెరుగే ముక్కలుచెప్పి, అందరినోళ్లూ కట్టించి, 'అక్కడే అవుననిపించి, బతికున్నాళ్లూ రింగు రింగుమని చెవుల్లో ఆ ముక్కలు వుండిపోయేలాగ—నరసింహమూర్తిగారూ! ఇవాళ ఎంత క్లుప్తంగా, ఎంతచక్కగా చెప్పేరండీ!"

తిరిగివస్తున్నప్పుడు శశాంకం అని దీక్షగా మూర్తిమొహంవైపు చూశాడు. ఇది ఆఖరుది. సమ్మోహనాస్త్రం. దీనికి తిరుగుండకూడదుమరి. మూర్తి శాస్త్రి వైపు తేరిపార చూడలేకపోయాడు. సంతృప్తితో నిండిన బలిమితో అతని రెప్పలు వాలిపోయాయి.

"ఇంటికెళ్ళి మాఆడవాళ్ళకిచెప్పాలి. చిన్న చిన్న ముక్కల్లో చక్కని చక్కెర అద్ది ఎంచక్కా యెలా తినిపించవచ్చునో... ఏదేదీ, ఓ చోట రాసుకుంటాను చెప్పండీ... పూజించవలసిన పుస్తకాలయం యిది... ... పూర్తిగా విడవని... ఏమిటీ, చెప్పండీ మూర్తీ?"

మూర్తి చెప్పలేకపోయాడు. అతని మాటలు తడబడ్డాయి.

"నోటికి వచ్చింది అప్పటి కప్పుడు వాగేశానుగాని నాకు మాత్రం ఏం జ్ఞాపకం? మీవెర్రిగాని అందులో ఏమంత సారం ఉందని! చెబితే నమ్మరుగాని నేనేం చెబుదామని వచ్చాననా? కాని ఇప్పుడు అధ్యక్షులు ఉపన్యసింతురు అని హెడ్మాస్టరుగారు అనగానే ఏం చెప్పాలో తోచక అప్పటికప్పుడు ఏదో అనేశాను. మీరు భత్రాజుపని బాగానే చేస్తున్నారుగాని దానికంత ఎఫెక్టు ఉందనుకోను. అది గాక ఈ ఉపన్యాసాలమీద నాకు మొదట్నించీ ఏమాత్రమూ మంచి అభిప్రాయంలేదు. నేను లెక్చర్లిష్టం లేదు సరిగదా ఏమీటింగులోనూ చివరిదాకా కూర్చోలేక పోయేవాణ్ణి. అలా నేను చేయడానికి నాకు స్టేజి ఫియరు కారణమనీ, ఉపన్యసించడం నాకు చేతకాదు గనకనే అదంటే నాకంత మంటనీ చాలా మంది అభి



(19)

ప్రాయం. అలాంటిది ఇవాళ ఇలా ఎందుకు మాటాడారో నాకే ఆశ్చర్యంగా వుంది! ఆశ్చర్యానికేముంది, సర్వజనాను రంజకమైన నీ ఆత్మహత్య ఈ క్షణం నుంచి ప్రారంభమైందిగనక అనుకున్నాడు తృప్తిగా శశాంకం.

"ఏమిటి మీ అభిప్రాయం చెప్పరేం? నేనిలా మాటాడ్డం ఆశ్చర్యంగా లేదూ?"

"ఆశ్చర్యానికేముంది ఆత్మ సాక్షాత్కారం పొందేరు. అంతర్వాణిని విన్నారు. అంతకన్న కోరేదేముంది, అవిఘ్నమస్తు! అన్నాడ పైకి."

"ఏ-మి-టో పెద్ద పెద్ద మాటలు వాడుతున్నారు. నాకే అర్థం కావడం లేదు. చేసి చూపించాలిగాని కబుర్ల వల్ల కలసివచ్చేదేముంది?"

"అమ్మ ఎంతమాట సెలవిచ్చారు! మనసులమీద ఇక వాక్శుద్ధిగల వ్యక్తుల ప్రభావమే లేదంటారా ప్రపంచంలో? వెనకటికి మా ముత్తాత గారు ఒకవిద్వత్సభలో పాతపద్ధతుల ప్రతిభ గురించీ తెలుస్తూ వచ్చారట. ఆసందర్భంలో గుండు గొప్పతనాన్ని గురించీ పలకల వైశిష్ట్యాన్ని గురించీ సశాస్త్రీయంగా చర్చించి క్రాఫింగుల కానితనం నిరూపించగా మీటింగు అయిపోనిచ్చి నూటికి తొంభైమంది సభికులు కుమ్మెలా ఎకుని గుళ్ళు చేయించుకున్నారని చెబుతారు!" మూర్తిగారు నవ్వుతు అన్నారు.

"వినడానికి బాగనే వుందిగాని, ఇదెవరు నమ్ముతారు? కట్టుకథ?"

"అవును. అలాగే అనుకోండి. మీ ఆరాధ్యదైవం వివేకానందుడు అమెరికాలో సాధించిన అపూర్వ విజయం కూడా కట్టుకథే కదూ?"

మూర్తి మాటాడలేదు. శాస్త్రి మాటాడనివ్వలేదు కూడా.

"నేను బలపరిచిన మీ మీద కొత్త అభిప్రాయాలు రుద్దదలుచుకో లేదు. బుద్ధిమంతులు మీరే ఆలోచించండి. సత్ఫలంతో సక్రమంగా విధి నిర్వహణచేసే అతి కొద్దిమందిలో ఒకరైన మీరు — మరింతగా ప్రజానీకాన్ని మంచివైపు మళ్ళించాలంటే పదే పదే బోధపరచవలసిన అవసరం లేదంటారా? ఉపన్యాసాలన్నీ సారవిహీనంగానూ, చర్విత చర్వణంగానూ తయారవుతున్నమాట నిజమే. దెబ్బలు తగులుతాయని ఫుట్‌బాల్ ఆట మానుకుంటామా? అమాయక ప్రజల అజ్ఞాన తిమిరాన్ని పారద్రోలి జ్ఞానభిక్ష పెట్టవలసిన బాధ్యత మీకు లేదంటారా?"

మూర్తి అప్పటికీ మాటాడలేదు.

"ఇంతకీ మెమ్మొమ్మే అనే ప్రతీతిగల సెమ్మేగాణ్ణి నేను ఎగసననగ్యాను. భగవంతుడు మీకు సుశబ్దమూ సుస్వరమూ ఇచ్చాడు. మూడు పువ్వులూ ఆరుకాయలూ కాయించగల వాచాలత అందరికీ అబ్బుతుందా? మీ గళం అనర్గళంగా, మీ కంఠం కలకంఠంలా ...!"

"ఈ పొగడ్తలకేమొచ్చెగాని ఒకటి అడుగుతాను అతిశయోక్తి లేకుండా చెప్పండి. నా గొంతుక మైక్ కి సూట్ అవుతుందంటారా?"

"ఏమో అదంతా నాకు తెలియదు గాని మీరు మాటాడుతూంటే మధ్య ఓ సారి రెండు సెకండ్లపాటు మైక్ ఫెయిలయింది, గమనించారా? ఎంచేతంటారు? మీ విద్వత్ ప్రవాహం తాత్కాలికంగా ఆగిపోయింది అంటారా?"

"కాదు. విద్యుత్ ప్రవాహం ఆగిపోయిందేమో!"

"అదీకాదు. నే చెబుతా వినండి. అసలు ఆ మైక్‌ని చూడగానే మైకం పొందని వక్తలు అరుదు. పరాకాష్ట నందుకున్న భక్తి భావనలా ఉపన్యాసకులకి ఆ మైకములో తాము, ఆ మైక్రోఫోను తప్ప మరొకటుందని భావమే గోచరించనంతగా "మమైకం" పొందుతారు. అలాంటిది మైమరపించే మీ ఉపన్యాసం వినగానే ఆ మైక్ కే మైకం కమ్మిందండీ బాబూ! అందుకే అది కొంతసేపు పనిచెయ్యలేదు!"

"ఎంత చిత్రంగా మాటాడతారు మీరు!"

"నా మాటలు మీదగ్గిరే. మీ మాటలు ప్రజలముందు. ఏమంటారు?"

"ఇక యిలాంటి స్తుతిపాఠాలు మానేద్దురూ బాబూ!"

ఇది నరసింహం కేవలం నోటిమాట. అతని మనసు ఎంతవద్దనుకున్నా ఇంకా అలాంటివి కోరుతూనేవుంది!

● ● ●

ఆ తరువాత నరసింహమూర్తిగారు వరసగా చాలా సభలకి అధ్యక్షత వహించడం జరిగింది. అలాకాకపోతే ప్రధాన ఉపన్యాసకుల్లో ప్రథమస్థానం ఆక్రమించడం జరిగింది.

"నరసింహంగారు కబుర్లరాయుడు కాదు. అసలైన కార్యవాది" అనే ప్రజావాక్యం కొన్నాళ్ళకి "కార్యవాదేకాదు. మంచి మాటకారికూడా" అని మారి చివరికి 'గొప్ప వక్త' అని స్థిరపడిపోయింది. డబ్బు యెక్కువై సహజంగా మానవత మరచిన కొన్ని 'వార్తాపత్రికలు' నరసింహమూర్తిగారు చేసిన ప్రజాహితకార్యాలకి ఏనాడూ అంత ప్రాధాన్యత యివ్వనివి వక్తగా ఆయన శక్తి-సామర్థ్యాల్ని ఆకాశానికి యెత్తేయి. నిద్రాణమైన తన శక్తిని మేల్కొలిపినందుకు మూర్తిగారు శాస్త్రిగారికి కృతజ్ఞత చెప్పుకోడంకూడా జరిగింది!

● ● ●

"చూడండి, ఎలా వుందంటారు?"

అవాళ తను తయారు చేసిన ఉపన్యాసం శాస్త్రికి చూపించాడు మూర్తి.

"అంతటా లంచగొండితనం. ఎంతకని భరించడం?" అన్నది విషయం.

'మంత్రి క్షవరము చేయును అని చిన్నప్పుడు అందరూ చదువుకుని

వుంటారు. ఇంత? ॰ అనుభవించిమాత్రం వుండరు. ము ఖ్య ౹ ద వు ల లో వున్న కొందరు అమాత శేఖరులే అన్యాయపు పనులు చేస్తూం ౹ —రుజువైనాకూడా ప్రభుత్వం ఎలాం ౹ చర్య తీసుకున్నట్టు, ఎందుకు ఆలస్యం చేస్తున్నట్టు? చిన్న యెలకపిల్ల ఒక ౹ మనింటికి వచ్చి నాలుగు బియ్యపు గింజలు కొరికిందని బోనుపెట్టి బంధి ౹న్నాం. మామూలు మనిషికీ మహామ ౹త్రికీ మన దేశంలో ఒకేరకం న్యాయ లేదా?...' ఎలా వెడుతోంందంటార?"

"బ్రహ్మాండంగ వుంది గాని,ముందు ఇలా రానుకో డం దేనికీ, ఇదో టైం వేస్తుకదూ? ను ౹కోసారి గొంతుక వరించేవాళ్లూ, అ౹ ౹కులూ–చవాకులూ ఆలాపించేవాళ్ళూ ఇలారానుకుచదువ తారుగాని, ఆరితే౹ న మీ కీ ఖర్మమేం అని?"

"నిజమేనుమం౹ ౹ ఆ లో చిం చ నే లేదూ!"

"సార్ ... ..."

"ఎవరదీ మధ లో?" శశాంకం ౹సురుకున్నాడు.

"నేనండీ సుబ్బ ౹రాజుని......ఇవాళ వెటర్నరీ హాస్పిట ౹ లెక్కలు తణికీ చేస్తానన్నారు, పది టికే నన్ను అక్కడ వుండమన్నారు. గం ౹ఫైగా చూశాను. ఇప్పుడేనా వెడదా ౹ా?"

"ఎవళ్ళబుద్ధి ౹ ౹ళ్ళకుండాలిగాని, యెంతకని సవరిం గలం? ఇప్పుడు వెళ్ళకపోతే మించిపో ౹యిందిఏముందీ?"

"నేను మిమ్మల్ని ౹గలేదు" అన్నాడు సుబ్బరాజు.

"నేను మీతో ౹ ౹ా చెప్పడంలేదు" అన్నాడు శశాంకం. నరసింహం వాళ్ళి ద్దర్నీ వారించాడు.

"మీ జవాబూ ౹ దే అయితే శలవు తీసుకుంటాను" అన ౹ డతడు.

"పోనీ ప్రస్తుతా ౹కి వెళ్ళిరండి, ఇప్పుడు నేను బిజీగా వున్నాను. అవసరమైన కాగితాలేవో తయారు చేస్తున్నాను." వెళ్ళిపోతూ అతను వెనక్కి తిరిగేడు.

"చూడండీ, ఇదిచెప్పవలసిన టైమూ, నేను చెప్పవలసినవాణ్ణీ కాదని నాకు తెలుసు. ఐనా వుండబట్టలేక వెళ్ళ ౹క్కుతున్నాను. మీ ౹రేమనుకున్నా ౹రే. సత్యపథం అరంగుళం తప్పననీ, ౹మయానికి అరనిముషం ఆలస్యం ౹ెయ్యననీ, సర్వసుందరంగా మన ఊరు ౹యారుచేస్తాననీ మంచివాళ్ళందరికీ ౹ంపె డాశ కల్పించారు మీరు. ౹ధ్యలో యెందు కిలా మారిపో ౹ూరు? ఏ నీచగ్రహం మిమ్మల్ని ౹శ్రయించింది?"

"నేను వెళ్ళొస్తాను మరి ... ..." ౹శాంకం లేచాడు. వీలైనంత కోపంగా ౹ాస్తూ "అదేమిటి, కూచోండి."

"ఎందుకూ? ఇంకా మాటలు వ ౹తానికా? మీరు దగ్గిరుండికూడా, ౹ాస్తూ కూచోడానికా?"



"అలాకాదు, కూచోండి. చూడప ౹ సుబ్బరాజూ! మనం మళ్ళీ కలు ౹ కుందాం."

"అంతకంటె మరేమంటారు లెం౹. ధర్మదేవత కుంటిదైన కాలం యి౹ మీరేంచేస్తారు" సుబ్బరాజు చ౹ చరా నడిచి వెళ్ళిపోయాడు.

"నేను పెద్దవాణ్ణి. మీరేమీ అను కోకపోతే చనువు తీసుకుని చిన్న సలహా యిస్తాను".

"ఏమిటది?" అన్నాడు మూర్తి తల రెండు చేతులతో చిరాకుగా పట్టుకుని.

"వంద మించి జీతంలేని ఆ పం౹ ఇవాళ యిలా ఎదురుపడి మీ౹ ౹ చెప్పబోయాడంటె ఆ లోపం ఎవరిది? 'సర్వసమానత్వం' అనే అర్థరహితమూ అనర్థ సహితమూ అయిన మాట పట్టు కుని అడ్డమైన వాళ్ళనీ నెత్తికెక్కించు కుంటె ఏమౌతుంది? తరతరాల నుం౹ వస్తున్న తరతమాలులేవా?"

"అబ్బబ్బ విషయం ౹ మార్చండి" అన్నాడు మూర్తి మరింత విసుపుగా.

"ఇందాక మీ ఉపన్యాసం సరిగా పూర్తిగా విననేలేదూ. ఏ దే దీ?" అంతలో మరెవరో వచ్చారు.

"నేను బాబూ తోటమాలి పాముగాణ్ణండి. మన మునిసిపల్ పార్కులోని కొత్తగులాబీ అంట్లు సగాని సగం వేళ్ళతోసహా తాసిల్దారుగారు పీకించి పట్టుకు పోయారుబాబూ. నేను అడ్డుపడితే నీదిక్కున్నచోట చెప్పుకో అన్నారు బాబూ" ఈ సారి శశాంకమే అందుకున్నాడు.

"చూడమ్మా పామూ. ఆ తోట ఎవరిది? నీదీ, నాదీకాదు. ప్రజలది. అవునా? ఇంక ఆ అంట్లు తవ్వించుకు వెళ్ళిందెవరూ? నువ్వూ నేనుకాదు. ప్రజలందరికీ న్యాయం ప్రదానంచేసే పెద్ద ఆఫీసరుగారు. ఎవరిసొమ్ము వారు పట్టిగెడితే అడ్డుపెట్టిందేకాక ఫిర్యాదు ఒకటా? ఏమంటూ వచ్చావ్ ఇళ్ళకు."

"అయ్యగారూ తమరేమి సెలవిస్తారు?"

"నిన్ను తక్షణం దయచెయ్యమని. అంతకన్న ఏముంది? ఆయన రాచకార్యంలో మునిగి తేలుతున్నారు చూడ్డంలేదా? పద్‌పద."

పాముగాడు వెళ్ళిపోయాడు. శాస్త్రి మూర్తిమొహం చూశాడు,

"మీ మనసెందుకో బాగులేనట్టుంది. నీతిమార్గం తొక్కుతూంటే చూళ్ళేక యిలాగే లోకకంటకులు అడ్డొస్తూంటారు. నిలదొక్కుకుని అడుగు ముందుకు వెయ్యాలిగాని అధైర్య పడకూడదు. ఇప్పుడే వస్తానుండండి" పదినిమిషాల్లో అతడు 'టేప్ రికార్డరు' తో సిద్ధమయ్యాడు.

"హైస్కూల్లోది. మొన్ననే ఆడియో విజువల్ ఎడ్యుకేషన్ ఫండు తరఫున తెప్పించారు. మొన్నటి మీ స్పీచి రికార్డుచేయించాను. దాని గురించి నేను ఉన్నదున్నట్టు చెబితే ఆ కాశాని కెత్తేశానని ఆడిపోసుకున్నారు గదూ? ఇప్పుడు మీ చెవుల్తో మీరే వినదురుగాని అని శశాంకం టేప్‌రికార్డుని సంబోధిస్తూ.

"ఏమె యదార్థవాదినీ, సత్యస్వరూపిణీ! నువ్వైనా వున్నదున్నట్టు చెప్పి మీ అయ్యగారికి జ్ఞానోదయంచెయ్యి" అంటూ స్టార్టు చేశాడు.

"ఇప్పుడు మన స్పెషల్ ఆఫీసర్ కె. వి. నరసింహామూర్తిగారు నావారూ, పైవారూ అను విషయంపై నాలుగు ముక్కలు చెబుతారు... ... సోదరులారా, సోదరులారా! ..."

తన ఉపన్యాసం వింటూ పడక్కుర్చీమీద పడుకుని తలకింద చేతులుపెట్టుకుని కళ్ళు మూసుకున్నాడు మూర్తి. శశాంకం దగ్గిరగావంగి అతని మొహం చూశాడు. అచ్చుపడ్డ కథ చూసుకున్నట్టు, అద్దంలో మొహం చూసుకుంటున్నట్టు—పెదవులుదాటి వస్తున్న ఆ చిరునవ్వు తుంపరలూ, ఆ మునుసిగ్గు దొంతరలు—చాలు శశాంక విజయానికి యీ ఋజువులు చాలు.

గోడగడియారం రెండు గంటలు కొట్టగానే మూర్తి ఉలిక్కిపడ్డాడు.

"అయ్యయ్యో! ఎంతవేళయిపోయిందో... ఇవాళ ఆఫీసుకి సి. ఎల్. పంపేస్తాను."

శశాంకం పకపకనవ్వేడు.

"ఎన్నాళ్ళయినా ఒక్కలా వున్నారు మీరు. ఐ.ఏ.ఎస్. నా వెర్రిగాని పరీక్ష లంటే చకచక పాసయ్యారుగాని దానికి తగిన వయసేదీ మీకు? ఈ పంక్చ్యువాలిటీ అన్నది యెంగిలి మెతుకు. పరదేశీయులు వదలివెళ్ళిన తుంటరిసరకు. పనులు జరగడం ప్రధానంగాని యేవేళకైతేనేం? ఇంతకీ మీరు ప్రతినిత్యం పారాయణంచేసే గీతలో చెప్పినట్టు డ్యూటీ చెయ్యాలనే సత్సంకల్పమే ఆత్మకి కలగాలిగాని యీ పాడు శరీరం ఇంట్లోవుంటేనేం, ఆఫీసులో వుంటేనేం? ఊళ్ళోనేవుండి క్యాంపులో వున్నట్టు చెప్పుకోడమూ, ఒక్కనాడే పదిరోజుల డైరీ రాసెయ్యడమూ, ఏవేళకి ఆఫీసుకి వెళ్ళినా సంతకంకింద పదంకె వెయ్యడమూ—ఈ ఆపద్ధర్మాలు అంతగా అధర్మాలా? మీమాటకు మీరు ఇంటిపట్టునవుండి సొంతకార్య మేదేనా చక్కబెట్టుకుంటున్నారుగనకనా! ప్రజాహితంకోసం ఒక్కలా బాధపడిపోతున్నారుగాని! మీ నరసింహగర్జన విని ఏనాటికైనా నిద్రాణమైవున్న జాతి మేల్కొనకపోదు. మాలాంటి పెద్దవాళ్ళ బోధనలూ-దీవనలూ ఊరికేపోవు!"

నరసింహమూర్తిగారికి అఊరినుంచి ట్రాన్స్ఫరయింది. వీడ్కోలుసభ చాలా ఘనంగా జరిగింది. మొదట్లో ఉద్యోగ నిర్వహణలో కొద్దిగా వెనకబడినా క్రమ క్రమంగా ఆయన చూపిన చురుకుతనాన్ని పెద్దలందరూ పలు విధాల ప్రశంసించారు. ఒకర్ని పొగడ్డడంకోసమే పుట్టి పెరుగుతున్న కొందరు కవులు మత్తేభాలతో, శార్దూలాలతో సర్కస్ చేయించారు. అందరూ కలసి ఆయన అనన్యకృషికి చిహ్నంగా పదివేల రూపాయిల పర్సు కూడా ప్రజంటు చేశారు. మొదట్లో వద్దని మొహమాటు పడ్డారుగాని "కష్టపడితే ఇచ్చారుగాని ఊరికే ఇవ్వలేదు గదా!" అని స్వీకరించారు. ఆ ఖర్ని రెండు గంటలసేపు ధారాళంగా ఉపన్యసించారు.

"నువ్వేం మాటాడలేదేం?" శశాంక మూర్తిని ఒకరు ప్రశ్నించారు.

"వారు చేసిన కృషి ఫలితమే ఇది" అన్నారు మరొకరు.



శశాంక శేఖరమూర్తి జేబులోంచి చిన్న కాగితం తీశాడు.

"ఇదే నేనిచ్చే బహుమానం" అంటూ. ఆ కాగితంలో ఇలావుంది.

నరసింహం... మృగరాజమధ్యమని ప్రేమించిన మృగరాజశేఖరుని కథ నీకు తెలుసా? తెలిసినా నువ్వు మళ్ళీ వినవలసిన అవసరం వుంది విను. ఒక సింహం ఒక చిన్నారిని లవ్ చేసింది. కాబోయే మామయ్యని పెళ్ళి చెయ్యమని "పీకింది!" "గోళ్ళు చూస్తే నా కూతురు గోలెడుతుంది. నీకోరలు చూస్తే మా అమ్మాయి పరిగెడుతుంది. సుబ్భరంగా జూలుకూడా కత్తిరించుకొని చక్కగా క్రాఫింగు చేయించుకోరా." ప్రేమపాశంలోపడ్డ సింహం పాపం అలాగేచేసి వచ్చింది.

"కొరకడానికి కోరలూలేక గిరకడానికి గోళ్ళూలేక నువ్వెక్కడి పాత సింహానివి, గ్రామసింహానివి కాక!" అని మామయ్య దాన్ని కుక్కనికొట్టినట్టు తరిమి తరిమి కొట్టేడట! మళ్ళీ ఏమనుకున్నాడో ఆ కాగితాన్ని చింపేశాడు.

"అతడేమిటో, అతని తప్పేమిటో అతనికి బోధపడక పోడమే మంచిది. లేకపోతే మరోఊరు పాడుచేసేను. చేజేతులా మనుషులు పాడైపోతే మాలాంటివాళ్ళం చూస్తూ ఊరుకోగలమా? మాలాంటి వారి గురించే అనుంటారు. సంభవామి యుగే యుగే! అని" అనుకున్నాడు శశాంకం సగర్వంగా.

□□□